# చాపకింది నీళ్ళు

★

కాంతమ్మకు అంతకంతకూ కోపం పెరిగి పోసాగింది.

గొంతు చించుకొని కోడల్ని మరోమారు కేకేసింది

"ఒసేవ్...వసంతా...! ఎక్కడ చచ్చావే... ఓ సారిలారా—"

ఐదు నిమిషాలు గడిచినా లోపల్నుంచి ఎటువంటి సమాధానమూ రాలేదు. కాంతమ్మలో ఓపిక నశించింది. తానంతగా గొంతు చించుకొని అరుస్తున్నా వినిపించు కోకుండా, కోడలు లోపల ఏం చేస్తుందోనే ఆతురత ఎక్కువైందామెకు.

వసంత వంటగదిలోనే వుందన్న విషయం కాంతమ్మకి రూఢీగా తెల్సు. ఎంచేతంటే - అంతవరకూ ఏదో పుస్తకం చదువుతూ హాల్లోనే వుండి, పావుగంట క్రితమే వంటింట్లోకి వెళ్ళింది.

కోడలు పావుగంట నుంచీ—వంటింట్లో దూరి చేస్తున్న దేమిటో తెల్సుకోవాలనే ఆరాటం ఎక్కువైంది కాంతమ్మకు.

కాని - అందుకు పూర్తిగా అశక్తురాలామె.

ఇరవై రోజులుగా టైఫాయిడ్‌తో బాధ పడ్తూ మంచంలో క్రుంగి పోతోంది.

కాంతమ్మ టైఫాయిడ్‌తో మంచ మెక్కటంతో వసంతకు ఇంట్లో స్వేచ్ఛ యిదివరకటి కంటె కొంచెం ఎక్కువే లభించిందని చెప్పాలి.

వసంత భర్త రామారావుకు, భార్యమీద ప్రేమా, అభిమానమూ రెండూ వున్నాయ్. కాని తల్లికి ఎదురు చెప్పలేడు. ముఖ్యంగా కాంతమ్మ వసంతను తిడుతున్న సమయాల్లో—రామారావు మౌనంగా...తనకేం పట్ట నట్లుగా వుండి పోతాడు. తల్లి అవసరకోపాన్ని — చాదస్తం క్రింద జమ కట్టుకోమనీ, ఆమె మాటలకీ తిట్లకీ అంతగా బాధ పడే అవసరం లేదనీ భార్యతో చెప్పాడు కూడా.

ఏ చెడ్డ ముహూర్తంలో ఆ యింటిలో కాలు పెట్టిందోగాని వసంత, కాతమ్మం చేతిక్రింత బానిసత్వాన్ని చవిచూపింది. భర్త తనకి అనుకూలుడు గనుక సరిపోయింది—లేకపోతే, తన స్థితి యింకెలా వుండేదో తలుచుకుంటే వసంతకు చెప్పలేని భయం వేస్తుంది.

టైఫాయిడ్ — తాత్కాలికంగా కాంతమ్మను మంచం మీంచి కదల్లేకుండా కట్టి పడేయటం, భార్యాభర్త లిద్దరికీ చాలా మేలు చేసింది.

పై విషయమే కాంతమ్మను రోజూ అమితంగా వేధిస్తూ వుంది. ప్రతి నిముషం కోడలు చేసే పనుల్ని గూర్చి ఆరాలు తీస్తూ...మంచంలోంచే ఆడిపోసుకోవటం కొనసాగించింది.

అందుకే — ఇందాక వంటయిందా—? అని ప్రశ్నిస్తే. 'అయిందని' చెప్పిన కోడలు...తను యిన్ని పిలుపులు పిలుస్తున్నా బదులివ్వకుండా వంటింట్లో దూరి చేస్తున్న దేమిటా—! అని ఆందోళన పడింది.

మంచంలో అసహనంగా కదిలింది కాంతమ్మ. టైఫాయిడ్ ఆమెలో శక్తిని పూర్తిగా హరించి వేసింది. తాను - మంచం లోంచి లేచి వంటగది దాకా వెళ్ళి వసంత యేం చేస్తుందో చూడాలనే వున్నా...అక్కడ దాకా నడవ గలనా—? అనే సందేహం పీకుతుం దామెకి.

అలా అని నిశ్చింతగా మంచంలో పడుకోలేక పోతోంది. 'నెట్లాగూ లేచి నడవలేను కదాఅని వసంత ఏదైనా దొంగ పని చేస్తుండవొచ్చు లోపల...!'

ఈ ఆలోచన కాంతమ్మలో లేని శక్తిని పెంపొందించింది. 'ఏమైనా సరే ! అదేం చేస్తుందో... చూసే తీరతాను ' అనుకొని పట్టుదలగా మంచం లోంచి లేచింది.

శరీరం తూలుతోంది. గోడను ఆసరా చేసుకొని, మెల్లగా వంటింటి కేసి నడిచింది. వంటింటివరకు ప్రవేశించేసరికి ఆమె పూర్తిగా చెమటతో తడిసి ముద్దయింది. క్రింద నేలంతా గిఱ్ఱున తిరుగుతున్నట్లుగా అన్పించ సాగింది.

భారంగా ఊపిరి పీలుస్తూ గోడను ఆసరా చేసుకు నిలబడిన ఆమె నాశికా పుటాలకు ఏదో గమ్మత్తయిన వాసన సోకింది. వాసన తాలూకు వస్తువేమిటో చూసిన కాంతమ్మ నెత్తిన పిడుగుపడినట్లయింది. ఏదో

రచన :—

శ్రీ ఎ. యం. అయోధ్యారెడ్డి

భూతాన్ని చూసినట్లుగా జడుసుకొని, ఉన్నపాటున నేలమీద ధబీమని కూలబడి పోయింది.

అక్కడ—

పరిసరాలతో సంబంధం లేనట్లుగా కూర్చుని, దీక్షగా స్టౌ మీద ఆమ్లేట్లు కాలుస్తున్న వసంత ఆ చప్పుడు విన్పించి తలయెత్తి చూసింది. ఎదురుగా కాంతమ్మను చూస్తూనే ఒక్కసారిగా అదిరి పడింది.

"అరె—! అత్తయ్యా.. మీరా—? ఇక్కడి కెందుకొచ్చారు—? ఎలా రాగలిగారసలు—??"— తను ఆమ్లేట్లు కాల్చటం అత్తగారి కళ్ళబడిందని ఒక వంక భయపడ్తూనే, పరుగుతూ వెళ్ళి, చెయిపట్టుకు లేవదీసింది.

"ఓసినీ అసాధ్యం కూలిపోను...! యెంత నంగనాచివే...!" వసంత చెయ్యి విదిలించి కొడుతూ కోపంతో వూగి పోయింది.

"నేనెట్లాగూ మంచంలోంచి లేవలేననే కదూ. ఇంత పాపపు పని కొడిగట్టావు...? ఈ ఇంటిలో కోడి గ్రుడ్లు కాల్చుకు తినే ధైర్యం నీకెలా వొచ్చిందే పాపిష్టిదానా...?"

"అది కాదత్తయ్యా..."_వసంత ఏదో చెప్పబోయింది. మధ్యలోనే అడ్డుకొంది కాంతమ్మ.

"నేను అనుకుంటూనే వున్నానే! ఎట్లాగూ మంచంలోనే మ్రగ్గిపోతాను గదా అని నువ్విన్ని అరచకాలు చేస్తావోనని రోజూ భయపడ్తూనే వున్నాను. ఇంకేం? అనుకొన్నంతా అయింది. ఓరి భగవంతుడా! ఇల్లు కసాయికొంప చేసేసిందిరో"

అత్తగారలా గొంతు చించుకోవటం చూసి, వసంత నిజంగానే భయపడింది._"ఇప్పుడు నేనేం చేశాను అత్తయ్యా?" అంది. "చేసేదంతా చేసి యింకా ఏం చేశానంటున్నావా దౌర్భాగ్యురాలా! తాతల్నాటి నుంచీ నిప్పులాంటి యిల్లు కాదుటే యిదీ? అట్లాంటి యింటిని కసాయికొంప చేసేశావు. హా! శుద్ధబ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన నీకీ కిరస్తాని బుద్ధి ఎక్కణ్ణుంచొచ్చిందే భ్రష్టురాలా! ఈ రాకాసి కార్యం ఎన్నాళ్ళ



"పట్నంపిల్ల" లో
అనిత

బట్టి జరుగుతుందో! అయ్యో అయ్యో నా యిల్లు వల్లకాడు అయ్యిందిరో దేవుడోయ్" కోపంతో రంకెలు వేస్తూ ఇల్లంతా చిందులు తొక్కాలనే వున్నా శరీరం అందుకు సహకరించక పోవటంతో వున్నచోటనే వుండి అరుపులు ప్రారంభించింది కాంతమ్మ.

వసంత అయోమయంలో పడిపోయింది. అత్తగారు వచ్చి శాకాహారి అనీ, ఆమ్లేటు కాల్చటం వంటిది అంతవరకు ఆ ఇంటా వంటా లేదని ఆమెకు తెల్సు. మడీ, గడీ, సనాతన ఆచారాలు క్షుణ్ణంగా పాటించే శుద్ధమైన బ్రాహ్మణ స్త్రీ ఐన అత్తగారి ముందు ఆమ్లెటు కాలుస్తూ దొరికిపోవడం నిజంగా పెద్ద నేరమే.

టైఫాయిడ్‌తో కృశించిపోయిన అత్తగారు యిలా వంటింటి దాకా నడిచి రాగలుగుతుందనుకోలేదు వసంత. చుట్టు ముట్టు ఇళ్ల వాళ్ళందరినీ ప్రోగుజేసి, ఎక్కడ రబస చేస్తుందోనే ఆందోళన హెచ్చిందామెలో.

అత్తగారి వంక భయంగా చూస్తూ "అది కాదత్తయ్యా! ఆమ్లెటు ఆయనగారికి చాలా ఇష్టమనీ" అంది నసుగుతున్నట్లుగా.

"ఏమిటేమిటీ! కోడిగుడ్డు మా వాడికియిష్టమా?"

విని సహించలేనట్టుగా రెండు చెవులూ మూసుకొంది కాంతమ్మ "ఎంతకి తెగించావే రాక్షసీ! రోజూ చాటుమాటుగా ఇట్లాంటి కసాయి తిండి తింటూ ఈనాడు దొరికిపోయావని; నా కొడుకు మీదకు నెట్టుదామనుకొన్నావా? వాడు ఇలాంటి కులం తక్కువ తిళ్ళు తినడే. నువ్వే భ్రష్టురాలివి. మా వంశానికే మచ్చ తెచ్చే పని చేశావు. ఇక ఈ యింట్లో నువ్వో నేనో ఎవరో ఒక్కరే వుండాలి. అబ్బాయి రానీ చెబుతా"

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

• పవర్ స్కూల్ • పవర్ బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు : • మాచ్ లెస్ • పైలెట్ • పవర్ ఇంటర్‌లాక్ • బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కిలర్ శర్టులు.




ఇవిగో :...

మీకు హాయినిచ్చే

బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్ల తయారీలలో...ఇదొక అపూర్వ కానుక...

- కెమి బనియన్లు -

—: వివరములకు :—

Phone : 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

కోడలి వేపు చూడటానికే అసహ్యం పడుతున్న దానిలా గోడవాసరా చేసుకొంటూ బయటకు వెళ్ళిపోయింది కాంతమ్మ.

రాత్రి ఎనిమిదిన్నరైంది.

అందరి భోజనాలూ పూర్తైనాయి. వసంత వంటింట్లో సర్దే ప్రయత్నంలో వుంది. పాత్రల చప్పుడు తిన్నగా కాంతమ్మ పడుకున్న మంచం వరకూ వినిపిస్తోంది.

సాయంత్రం నుంచీ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కాంతమ్మకు- ఈ సమయం అనువైనదిగా తోచింది. మరో పావుగంట దాకా వసంత వంటింట్లోంచి బయటకు రాదు. ఆమెక్కావాల్సింది కూడా అదే.

అంత క్రితమే భోజనం పూర్తి చేసి, పడక్కుర్చీలో వాలి భుక్తాయాసం తీర్చుకొంటున్న కొడుకును, చిన్నగా మంచం వద్దకు రమ్మని పిల్చింది కాంతమ్మ.

తల్లి దగ్గరగా వొచ్చి మంచం పక్కనే వున్న స్టూలు లాక్కుని కూర్చుంటూ "ఎందుకమ్మా పిల్చావు?" అని ప్రశ్నించాడు రామారావు.

కొడుకలా సౌమ్యంగా పలకరించటం చాలా ఆనందదాయకమైందామెకి. "ఒరే అబ్బాయ్! ఈ టైఫాయిడ్ వల్ల నేనెటూ మంచంలోంచి లేవలేను. నువ్వేమో ఆఫీసు, క్లబ్బూ అంటూ రాత్రి పొద్దుపోయాక యింటికొస్తావు. ఇది తెలిసి నీ పెళ్ళాం యేం చేస్తుందో చూచావా!" అంది ఉపోద్ఘాతంగా.

రామారావుకి ముక్కుమీదే వుంటుంది కోపం. అతను సౌమ్యంగా వున్నట్లే వుంటాడు, అంతట్లోకే కోపంతో వూగి పోతాడు. కొడుకు తత్వం బాగా తెలిసున్నది గనుకనే కాంతమ్మ ప్రస్తావన అలా ఇన్‌డైరెక్ట్‌గా ప్రారంభించింది.

"ఏమిటమ్మా నువ్వనేది?" అన్నాడు కోపంగా రామారావు.

"నేను అనేందుకేముంది నాయనా! ఈ రోజు నీ భార్య ఎంత దొంగపని చేసిందో వింటే నువ్వేమైపోతావా అని నాకు భయంగా వుందిరా!"

"ఏమిటీ! వసంత చేసిందా?"

"అవున్రా! నీ భార్య, యింకా, నా కోడలు వసంత గురించే నేను చెప్పేది"

"ఏం చేసిందమ్మా?" ఆత్రంగా అడిగాడు రామారావు.

"ఏం చేసిందా? మన ఇంటా వంటా లేని పన్చేసింది. కులానికి మచ్చ తెచ్చే పన్చేసింది. మన వంశాన్ని మంటగల్పే పన్చేసింది. వసంత యింత పన్చేసిందంటే



కవితా ఆర్ట్స్ ప్రొడక్షన్స్
"ప్రెసిడెంటు పేరమ్మ"
కలర్ చిత్రంలో
కవిత - నూతన్ ప్రసాద్

నా కళ్ళతో చూసి నేనే నమ్మలేకుండా వున్నాననుకో."

రామారావుకు నిజంగానే ఆదుర్ధా ఎక్కువైపోయింది. రెండేళ్ళ బట్టి కాపురం చేస్తున్నా భార్య యింతవరకూ ఎటువంటి తప్పిదమూ చెయ్యలేదని తెలిసి కూడా అతనిలో కల్గిన అనుమానాన్ని నిగ్రహించుకోలేక పోయాడు.

అందుకని తల్లిని తొందర పెడుతూ "అబ్బ! విషయమేమిటో త్వరగా చెప్పమ్మా చంపక!" అన్నాడు.

"ఆ పాడు పని నా నోటితో చెప్పలేకుండా వున్నానురా!" అంది_ఎంతో బాధకు లోనవుతున్న దానిలా కాంతమ్మ.

రామారావులో ఓర్మి నశించిపోయింది "ఏమిటమ్మా! అసలు విషయం చెప్పకుండా ఈ నాన్చటం? అదేదో ఒక్కమాటలో చెప్పలేవూ?" అన్నాడు.

అప్పటికే అతని కంఠంలో కావాల్సినంత కరుకుదనం చేరుకొంది. కొడుక్కి వసంత మీద పీకలదాకా కోపం నిండిపోయిందని గ్రహించగానే కాంతమ్మగొంతు తగ్గించి అసలు విషయం మెల్లగా చెప్పింది.

"ఒరే అబ్బాయ్! ఈ రోజు సాయంత్రం, తెగించి నేనే గనుక మంచంలోంచి లేచి వంటింట్లో కెళ్ళక పోతే! కోడలి బండారం బయట పడకనే పోను. అమ్మో! ఎంత ధైర్యం దానికి? ఎక్కడ సంపాయించిందో గాని ఆ కోడిగ్రుడ్లు, తీరిగ్గా కూర్చొని కాలుస్తోంది "ఏమిటే యిదీ?" అంటే_అదేదో ఆమ్లేటుట నీ కోసమే కాలుస్తున్నా నందిరా నాయనా!

చేసే దొంగపనికి తోడు_సైగా అబద్ధం కూడా నొకటా?? నా కొడుకు కులం తక్కువ తిండి తింటాడంటే నేను నమ్ముతాననుకొందేమో! ఈ దొంగపని ఎన్నాళ్ళ బట్టి చేస్తోందో ఈ రోజు నాకు దొరికి పోయింది గనుక సరిపోయింది.

చూడు నాయనా! తాతల్నాటి నుంచీ మన కుటుంబం ఎట్లాంటిదో నీకు తెల్సు ఇదేమీ చిన్న విషయంకాదు. నిప్పులాంటి యింటిలో కసాయి తిండి తినటం, సహించరానిది. నన్నడిగితే ఆ కులం తప్పింది మన యింటిలో వుండటానికి వీల్లేదు. దాన్నిక ఏం చేస్తావో నీ యిష్టంరా"

తల్లి చెప్పిందంతా విని, ఒక్కక్షణం నిర్ఘాంత పోయినా మరో క్షణంలో బిగ్గరగా నవ్వేసాడు రామారావు.

కాంతమ్మ తెల్లబోయి కొడుకెక్కేసి చూసింది.

రామారావు పడీ పడీ నవ్వాడు. నవ్వి నవ్వి అలసిపోయాడు. "ఇదేనామ్మా నువు చెప్పదల్చుకొన్న విషయం?" అన్నాడు తేరుకొని.

"అవున్రా!" అంది కాంతమ్మ, కొడుకు ధోరణికి అయోమయంగా.

"అయితే వసంత దొంగ పనేమీ చెయ్యలేదమ్మా! ఇది చేయరాని పనికూడా కాదు. మనది ఎంత విలక్షణమైన బ్రాహ్మణ కుటుంబమో నాకు తెల్సు కోడిగుడ్డు తింటంవల్ల దానికేమీ భంగం రాదు అది పోషకాహారమమ్మా! ఆమ్లేటేం ఖర్మ నీకో రహస్యం చెప్పనా?" అని ప్రశ్నించాడు తనూ గొంతు తగ్గించి.

"చెప్పు" అంది కాంతమ్మ చేష్టలు దక్కి.


"నీకు తెలియదేమో అమ్మా! అప్పుడప్పుడూ నేను మిలటరీ హోటల్లో కెడుతుంటాను. మిలటరీ హోటల్లో మాంసంతో పెడతారు భోజనం. మాంసంతో పోలిస్తే ఆమ్లేటు కులం తక్కువదేం కాదు. మరో సంగతి ఈ కులం తక్కువ తిళ్ళు వసంత అసలు తినదు. కేవలం తినేది నేనే! అంచేత వసంత నేమీ అనక."

నిలువు గుడ్లేసుకొని చూస్తున్న తల్లిని అదే స్థితిలో వొదిలేసి, లేచి చక్కాపోయాడు రామారావు.

★

ఎల్లప్పుడూ...

ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188